## పావురం రెక్కాడింది.. తోడేలు డొక్కాడింది!

ఏ ప్రాణిదైనా.. రెక్కాడితే గానీ డొక్కాడని జీవితమే! ఆకలి తీర్చుకోవడం కోసం రెక్కలు కట్టుకుని గింజలపై వాలింది ఓ పావురం. అక్కడే కాపుకాచిన తోడేలు అమాంతం దానిపైకి లంఘించింది. ప్రమాదాన్ని కనిపెట్టి క్షణాల్లో తప్పించుకునే ప్రయత్నం చేసింది పావురం. తోడేలుకు దీటుగా మాటువేసి ఈ వేటను క్లిక్‌మనిపించాడు ఫొటోగ్రాఫర్ కాతీ కే. ఆ పావురం తోడేలుకు చిక్కలేదు! కానీ, అద్భుతమైన ఫొటో మాత్రం కెమెరాకు దక్కింది. దక్షిణాఫ్రికాలోని గలగాడి జెమ్ రిజర్వ్‌ఫారెస్ట్‌లోని అటవీ జీవుల ఆకలి పోరాటం ఇది.

